ఎంఓయూ కార్యక్రమంలో పాల్గొన్న జేఎన్‌టీయూ, రెట్లింగన్ వర్సిటీల ఉన్నతాధికారులు, హితమ్ కళాశాల ప్రతినిధులు

జేఎన్‌టీయూలో ఎంఓయూల మేళా

● ఇంజనీరింగ్, ఫార్మా సంస్థలతో కుదిరిన ఒప్పందాలు

హైదరాబాద్ సిటీ, మే11 (ఆంధ్రజ్యోతి) : జేఎన్‌టీయూలో సోమవారం ఎంఓయూల మేళా నిర్వహించారు. పలు విదేశీ యూనివర్సిటీలు, స్థానిక దేశీయ ఐటీ సంస్థలు, నగరానికి చెందిన ఫార్మా కంపెనీలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ప్రధానంగా జర్మనీలోని రెట్లింగన్ యూనివర్సిటీతో సంయుక్తంగా జేఎన్‌టీయూ నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ బ్యాచిలర్ అండ్ మాస్టర్స్ ప్రోగ్రామ్ (ఐబీఎంపీ)కు సంబంధించి.. మూడు ప్రైవేటు అఫిలియేటెడ్ ఇంజనీరింగ్ కళాశాలలు త్రైపాక్షిక ఒప్పందంలో భాగస్వాములయ్యాయి. వాటిలో హైదరాబాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, కేజీరెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, నల్లమల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ త్రైపాక్షిక ఒప్పందం ద్వారా 2026-27 విద్యా సంవత్సరం నుంచే తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ బ్యాచిలర్, మాస్టర్స్ విద్యా అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. జేఎన్‌టీయూకు అనుబంధంగా ఉన్న ఫార్మసీ కళాశాలల నుంచి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లను ఆఫర్ చేసేందుకు అరబిందో సంస్థ ముందుకు వచ్చింది. మరోవైపు నగరంలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈఎస్‌సీఐ)లో.. టీటెక్

మిగతా 6వ పేజీలో..

జేఎన్‌టీయూలో ఎంఓయూల మేళా

(5వ పేజీ తరువాయి)

రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, సివిల్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లను నిర్వహించేందుకు ఎంఓయూ కుదుర్చుకున్నారు. అలాగే, కోనమ్ ఫౌండేషన్, ప్రూడెన్షియల్ టెక్నాలజీ సొల్యూషన్స్ సంస్థ ఆధ్వర్యంలో ఇ-లెర్నింగ్ కోర్సులను ఇంజనీరింగ్ విద్యార్థులకు చేరువ చేసేలా ఒప్పందం చేసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో వీసీ కిషన్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, అకాడమిక్ అండ్ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ కామాక్షి ప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ ధనలక్ష్మి, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సంస్థలతో జేఎన్‌టీయూహెచ్ ఒప్పందం

బాలానగర్: 'ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక'లో భాగంగా జేఎన్‌టీయూహెచ్ వీసీ కిషన్‌కుమార్ రెడ్డి సోమవారం పలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. 'అరబిందో ఫార్మా లిమిటెడ్'తో ఫార్మసీ పట్టభద్రులకు పారిశ్రామిక నైపుణ్యాలను పెంపొందించడం, అలాగే హైదరాబాద్‌లోని 'ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా'తో రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్ సైన్స్, సివిల్, ఎన్విరాన్‌మెంటల్‌పై ఒప్పందం, అమెరికా విద్యా సాంకేతిక సంస్థ 'స్కిల్ సాఫ్ట్, జర్మనీకి చెందిన యూనివర్సిటీ, కోనమ్ ఫౌండేషన్లతో ఒప్పందాలు కుదిరాయి. దాంతో పాటు 'మేకర్స్ స్పేస్', 'జియో ఇన్ఫర్మాటిక్స్' అనే రెండు ప్రయోగశాలలను ప్రారంభించారు. కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావు, అకాడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కామాక్షి ప్రసాద్, డీఏపీ కోఆర్డినేటర్ ఎం. ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనలు, ఆవిష్కరణలతో ప్రగతి

దేశ ప్రగతిలో పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు ఎంతో ముఖ్యమైనవని సైంటిస్ట్-జీ టెక్నాలజీస్ డైరెక్టర్ మల్లికార్జున్ పేర్కొన్నారు. జేఎన్‌టీయూలో

ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న వీసీ కిషన్‌కుమార్ రెడ్డి, ప్రతినిధులు

ఆర్‌అండ్‌డీ సెల్ ఆధ్వర్యంలో పరిశోధనా పద్ధతి శాస్త్రం (ఆర్‌ఎం) కోర్సును గోల్డెన్‌జూబ్లీ సెమినార్ హాల్‌లో సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. క్లిష్టమైన సమస్యలకు ఆచరణీయమైన పరిష్కారాలను కనుగొనే బాధ్యత సంస్థలు, పరిశోధక విద్యార్థులపై ఉందన్నారు. జేఎన్‌టీయూహెచ్ వీసీ కిషన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నాణ్యమైన పరిశోధనకు సరైన పద్ధతి అవసరమన్నారు. సమాజానికి అవసరమైన పరిష్కారాలు కనుగొనేందుకు విశ్వ విద్యాలయం నిరంతరం పరిశ్రమలతో సంప్రదింపులు జరుపుతోందని రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌డీ డైరెక్టర్ సత్యసావిత్రీ, ప్రోగాం సమన్వయకర్త డాక్టర్ ఉమ పాల్గొన్నారు.

పరిశోధనల ప్రాధాన్యం తెలుసుకోవాలి

మాట్లాడుతున్న మల్లికార్జునరావు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: నేటి సమాజంలో పరిశోధనలకు ఎంతో ప్రాధాన్యత ఉందని రీసెర్చ్ సెంటర్ ఇమారత్(ఆర్‌సీఐ) టెక్నాలజీస్ విభాగం డైరెక్టర్ డాక్టర్ జి. మల్లికార్జున రావు అన్నారు. జేఎన్‌టీయూ ఆర్‌అండ్‌డీ విభాగం ఆధ్వర్యంలో 'కోర్స్ వర్క్ ఆన్ రీసెర్చ్ మెథడాలజీ' కార్యశాలను ఆయన ముఖ్య అతిథిగా గోల్డెన్ జూబ్లీ సెమినార్ హాల్‌లో ప్రారంభించి మాట్లాడారు. అనేక సమస్యలకు పరిశోధనలతో పరిష్కారం చూపవచ్చన్నారు. రీసెర్చ్ స్కాలర్స్ చేస్తున్న పరిశోధనలపై విశ్లేషించారు. జేఎన్‌టీయూ వీసీ డాక్టర్ టి. కిషన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. మెరుగైన పరిశోధనలతో రాణించాలని స్కాలర్స్‌కు సూచించారు. ఈ నెల 16 వరకు ఈ కార్యశాల కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, ఆర్‌అండ్‌డీ డైరెక్టర్ డాక్టర్ టి. సత్యసావిత్రి, సమన్వయకర్త డాక్టర్ ఎ. ఉమ తదితరులు పాల్గొన్నారు.

జియోఇన్ఫర్మేటిక్స్ ల్యాబ్, మేకర్స్ స్పేస్ ప్రారంభం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జియోఇన్ఫర్మేటిక్స్ ల్యాబ్, జే-టీబీఐలో ఏర్పాటు చేసిన మేకర్స్ స్పేస్ విభాగాలను సోమవారం వీసీ డాక్టర్ టి. కిషన్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌ల కార్యాచరణ కోసం ఏర్పాటు చేసిన వీటిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. వి. నరసింహారెడ్డి, జే-టీబీఐ డైరెక్టర్ డాక్టర్ ఎం. అశారాణి, సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అధినేత డాక్టర్ వి. హిమబిందు, డాక్టర్ టి. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్ ప్రారంభోత్సవంలో వీసీ టీకేకే రెడ్డి, చిత్రంలో ప్రిన్సిపల్ జి.వి.నరసింహారెడ్డి తదితరులు

నైపుణ్యాభివృద్ధి, కోర్సుల నిర్వహణకు ఒప్పందాలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: విద్యా వారోత్సవాల్లో భాగంగా సోమవారం జేఎన్‌టీయూ వివిధ వర్సిటీలు, పరిశ్రమలు, కళాశాలలతో ఐదు ఒప్పందాలు కుదుర్చుకుంది. వర్సిటీ వీసీ డాక్టర్ టి. కిషన్‌కుమార్‌రెడ్డి, ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి వాటిని మార్చుకున్నారు. ఫార్మసీ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కోసం అరబిందో ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ డాక్టర్ మదన్‌మోహన్, రోబోటిక్స్, ఏఐ, సీఎస్‌ఈ(ఏఐ అండ్ ఎంఎల్), సివిల్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కోర్సుల నిర్వహణకు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వరరావు, ఈ-లెర్నింగ్ కోర్సుల్లో శిక్షణ కోసం స్కిల్‌స్టాఫ్ హెడ్ రోహిత్‌మోరె, కోనమ్ ఫౌండేషన్ డైరెక్టర్ సందీప్ కోనమ్‌తో వివిధ కోర్సుల నిర్వహణకు జేఎన్‌టీయూ ఒప్పందాలు చేసుకుంది. జర్మనీ నాలెడ్జ్ ఫౌండేషన్ వర్సిటీ ప్రతినిధులు రాజ్ వంగపండు, ఐంగ్రాజు, కె.శిరీష ప్రసాద్, గుర్తింపు పొందిన కళాశాలల ప్రతినిధులు ప్రొఫెసర్ జి. కె. విశ్వనాథ్, డాక్టర్ దివ్య, డాక్టర్ సాయి సత్యనారాయణరెడ్డి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ డాక్టర్ వి. కామాక్షిప్రసాద్ పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాలు చూపుతున్న వీసీ టీకేకే రెడ్డి, రామేశ్వరరావు

రెట్లింగన్ యూనివర్సిటీ, గుర్తింపు పొందిన కళాశాలలు హితమ్, నల్లమల్లారెడ్డి, కే.జి. రెడ్డి, జేఎన్‌టీయూ మధ్య వదేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్స్ నిర్వహణకు త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. జర్మనీ

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం విద్యా వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్షల విభాగం, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీని ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. చందన ప్రారంభించారు. ఏఐ టూల్స్‌లో శిక్షణ, ఉద్యోగావకాశాల కల్పనకు భారత్‌కేర్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు.

జేఎన్‌టీయూహెచ్.. అభివృద్ధి ప్రణాళిక ఆవిష్కరణ

- వర్సిటీ ప్రగతికి ఐడీఏ దిక్సూచి
- విద్యా వానోత్సవాల్లో ఉపకులపతి వెల్లడి

జేఎన్‌టీయూహెచ్ అభివృద్ధి ప్రణాళిక ఆవిష్కరిస్తున్న ఉపకులపతి కిషన్‌కుమార్‌రెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, మే 11 (ఆంధ్రజ్యోతి) : వర్సిటీ ప్రగతికి స్వల్ప, దీర్ఘకాలిక లక్ష్యాలతో కూడిన సంస్థాగత అభివృద్ధి ప్రణాళిక (ఐడీఏ) దిక్సూచిగా మారుతుందని జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి టి. కిషన్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల తొలిరోజైన సోమ వారం వర్సిటీలో ఐడీఏతో పాటు విద్యా పాఠశాల అంశాల పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. విద్యా ప్రమాణాల పెంపు లక్ష్యంగా వర్సిటీ డైరెక్టర్ ఎం.వి.ఎస్. ఎస్. గిరిధర్ ఆధ్వర్యంలో జనవరి నుంచి సేకరించిన పలు సూచనలు, సలహాలు ఆధారంగా ఈ ప్రణాళికను నిర్దేశించినట్లు అధికారులు వివరించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా వర్సిటీని తీర్చిదిద్దేందుకు ఈ ప్రణాళిక ఉపయోగపడు తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వర రావు, అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ వి. కామాక్షి ప్రసాద్, డీఏపీ సమన్వయకర్త ఎం. ధనలక్ష్మి పాల్గొన్నారు.